మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

NAMASTE TELANGANA

www.ntnews.com /ntdailyonline

బుధవారం WEDNESDAY 13.3.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 14+4+8 పేజీల నిపుణ ప్రత్యేక అనుబంధం Pages: 14+4+ 8 Pages NIPUNA supplement

సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 278 ‖ వెల (Price) రూ.6.50

బుధవారం, సూర్యోదయం: 6-25, సూర్యాస్తమయం: 6-26. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర రుతువు ఫాల్గుణ మాసం శుక్ల పక్షం తిథి: చవితి రాత్రి 1-27 వరకు. నక్షత్రం: అశ్విని సాయంత్రం 6-24 వరకు. వర్జ్యం: పగలు 2-45 నుంచి సాయంత్రం 4-14 వరకు, పునర్ వర్జ్యం రాత్రి 3-25 నుంచి తెల్లవారుజామున 4-56 వరకు. రాహుకాలం: పగలు 12-25 నుంచి పగలు 1-55 వరకు. దుర్ముహూర్తం: పగలు 12-01 నుంచి పగలు 12-49 వరకు. అమృతకాలం: ఉదయం 11-50 నుంచి పగలు 1-17 వరకు.





కరీంనగర్ బీఆర్ఎస్ కదనభేరి సభకు హాజరైన అశేషజనవాహినికి అభివాదం చేస్తున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

# దద్దమ్మ ప్రభుత్వం..

అదేం భాష? ఇదేం గోస?.. ప్రజల్ని గాలికొదిలి శాపనార్థాలా?

మానవబాంబులు, మెడలో పేగులు.. సీఎం మాట్లాడే భాషేనా?

మళ్లా మోసపోవద్దు.. కాంగ్రెస్‌కు కర్రుకాల్చి సురుకుపెట్టాలె : కేసీఆర్

# చేతగాని పాలన

ఆరు గ్యారెంటీలు ఏమైనయ్? కరెంటు ఎందుకు మాయమైంది? నీళ్లు ఎందుకొస్తలేవు? అని అడిగితే.. పండవెట్టి తొక్కుత, పేగులు మెడలో వేసుకుంట, పెండ మొఖానికి రాసుకుంట, చీరుత, సంపుత, మానవ బాంబునైత, మట్టిబాంబునైత అని మాట్లాడుతున్నడు. ఇంత అసహనమా? ఒక ముఖ్యమంత్రి మాట్లాడాల్సిన భాషనా? తెలంగాణ సమాజానికి ఇది గౌరవమా? మాకు మాట్లాడరాదా? ఇప్పుడు స్టార్ట్ చేస్తే రేపటిదాక తిట్టొచ్చు!

మూడు నెలల్లోనే .. పంటలు ఎండబెట్టే పరిస్థితి చూస్తుంటే నా కండ్లల్ల నీళ్లొస్తున్నయి. మళ్లా కాంగ్రెస్‌కే ఓటేస్తే.. మేం రైతుబంధు ఇయ్యకున్నా, కరెంటు ఇయ్యకున్నా, మోటర్లు కాలవెట్టినా, మళ్లా మాకే గుద్దిర్రు అంటరు! ఆరు గ్యారెంటీలు లేవు.. మూడు గ్యారెంటీలు లేవు. అన్నింటికన్నీ ఎగనామం పెడతరు! ఈ టైమ్‌లోనే మీరు కర్రుకాల్చి సురుకు పెట్టకపోతే నిర్లక్ష్యం వస్తది.

-బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

- ఎట్లాంటి తెలంగాణ ఎట్లయిపాయె!.. మూడునెలల్లోనే ఆగం జేసిండ్రు
- కేసీఆర్ పక్కకు జరగంగనే కరెంటు, నీళ్లు కట్కేసినట్టే బంద్ అవుతయా?
- రైతుల బాధ చూస్తుంటే కండ్లల్ల నీళ్లొస్తున్నయ్.. ఇదా కాంగ్రెస్ పాలన?
- తెలంగాణ ఆత్మగౌరవం తాకట్టు పెట్టిండ్రు.. ఢిల్లీకి సూట్‌కేసులు మోస్తున్నరు
- నవోదయ, మెడికల్ కాలేజీ ఒక్కటీ ఇయ్యని బీజేపీకి ఓటెందుకెయ్యాలె?
- కరీంనగర్ కదనభేరి సభలో నిప్పులు చెరిగిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

హైదరాబాద్, మార్చి 12 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో అసమర్థ కాంగ్రెస్ పాలన నడుస్తున్నదని బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నిప్పులు చెరిగారు. కట్క బంద్ అయినట్టు వందరోజుల్లోనే కరెంటు ఎట్లా మాయమైందని, పంటలు ఎందుకు ఎండిపోతున్నాయని, మిషన్ భగీరథలో సమస్యలు ఎందుకు వస్తున్నాయని ప్రశ్నించారు. 'మేము తొమ్మిదేండ్లు చేసింది.. కాంగ్రెసోళ్లకు వంద రోజులు కూడా చేయడం చేతనైత లేదా?' అని నిలదీశారు. మంగళవారం కరీంనగర్‌లోని ఎస్సారార్ కాలేజీ మైదానంలో నిర్వహించిన కరీంనగర్ కదనభేరిసభలో కేసీఆర్ పాల్గొని మాట్లాడారు. రంజాన్ మాసం ప్రారంభమైన సందర్భంగా తెలంగాణవ్యాప్తంగా ఉన్న ముస్లిం సోదరులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. నాడు › 2వ పేజీలో



సభలో జై తెలంగాణ అని నినదిస్తున్న బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వినోద్

## మళ్లీ లేస్తం.. గెలుస్తం

భూమి, ఆకాశం ఉన్నంతకాలం బీఆర్ఎస్ ఉంటది

*ఇది బ్రేక్ మాత్రమే.. కొద్దిరోజుల్లోనే అధికారంలోకి వస్తం*

కరీంనగర్ మట్టినే బొట్టుగా పెట్టుకొని ఉద్యమించిన

*కాంగ్రెస్, బీజేపోళ్లు గుండెనిండా తెలంగాణ అంటరా?*

300 పిల్లర్లల్ల రెండు కుంగితే ఇంత రాద్ధాంతమా?

*ఒక్క పన్ను వదులైతే.. పండ్లన్నీ ఊడగొట్టుకుంటమా?*

420 హామీల కాంగ్రెస్.. పంట బోనస్ ఓ బోగస్..

*తెలంగాణ ప్రజల బలం, గళం, దళం.. బీఆర్ఎస్సే*

బీఆర్ఎస్ అంకుశం అయితేనే కాంగ్రెస్ సక్కగ నడుస్తది

*పోలీసులకు రాజకీయాలతో ఏం సంబంధం?*

బేవార్స్ చానళ్లు, బ్రోకర్‌గాళ్లు ప్రచారం బంద్‌జెయ్యాలె

*తమాషాకు ఓటేయొద్దు.. ఆలోచించి నిర్ణయించుకోవాలె*

## ఎన్నికల బాండ్లు ఈసీకి లెక్కలు!

సుప్రీం ఆదేశాలతో డాటా సమర్పించిన ఎస్బీఐ › 10

మూడు రోజుల్లో ఈసీ వెబ్‌సైట్‌లో వివరాలు

## హర్యానా సీఎంగా నాయబ్‌సింగ్ సైనీ

ఖట్టర్ రాజీనామా › 10

మిత్రపక్షం జేజేపీతో బీజేపీ తెగదెంపులు!

## సిరిసిల్లలో నేతన్న ఆత్మహత్య

› 7

NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
|---|---|---|
| | 114 | 197 |
| | Retail Live Bird kg | Skin Less kg |
| ₹ 56 | 136 | 224 |

Conditions Apply.

Issued in the interest of consumers

# కొత్తగా 16 కార్పొరేషన్లు

త్వరలో అర్హులకు తెల్ల రేషన్‌కార్డులు

4.5 లక్షల మందికి ఇందిరమ్మ ఇండ్లు

మరో 2 రోజుల్లో 93% మందికి రైతుబంధు

2008 డీఎస్సీ అభ్యర్థులకు ఉద్యోగాలు

మహిళా ఉత్పత్తుల మార్కెటింగ్‌కు 30 ఎకరాలు

ఎమ్మెల్సీలుగా కోదండరాం, ఆమిర్ అలీఖాన్.. మరోసారి గవర్నర్‌కు ప్రభుత్వం సిఫారసులు

**రాష్ట్ర మంత్రి మండలి కీలక నిర్ణయాలు**

హైదరాబాద్, మార్చి 12 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న కుల సంఘాల కార్పొరేషన్లకు అదనంగా మరో 16 బీసీ, ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలని రాష్ట్ర మంత్రిమండలి నిర్ణయించింది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీకి అనుగుణంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నది. కార్పొరేషన్ల ఏర్పాటుతో అత్యంత వెనుకబడిన బీసీ, ఈబీసీ కులాల ఆర్థిక, సామాజిక పరిస్థితుల్లో మార్పు తేవాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా పేర్కొన్నది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన మంగళవారం సాయంత్రం సచివాలయంలో మంత్రిమండలి సమావేశమై పలు కీలక నిర్ణయాలు తీసుకున్నది. మంత్రిమండలి నిర్ణయాలను మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, › 5వ పేజీలో



జస్టిస్ పీసీ ఘోష్



జస్టిస్ నర్సింహారెడ్డి

## కాళేశ్వరం, విద్యుత్తు కొనుగోళ్లపై విచారణ

రిటైర్డ్ న్యాయమూర్తులతో 2 కమిటీలు

పీసీ ఘోష్ నేతృత్వంలో కాళేశ్వరంపై, నర్సింహారెడ్డి నేతృత్వంలో విద్యుత్తు కొనుగోళ్లపై విచారణ › 5

100 రోజుల్లో నివేదిక ఇవ్వాలని సూచన

ధరణిపై సిట్!.. క్యాబినెట్ నిర్ణయం



## డిప్యూటీ సీఎంగా రాష్ట్రాన్ని శాసిస్తున్నా

ఎన్నడూ, ఎవరికీ తలవంచబోను..

ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టను

చిన్నపీటపై నేనే కూర్చున్నా...

వివాదంపై ఉపముఖ్యమంత్రి భట్టి

తనకు మద్దతిచ్చిన వారికి కృతజ్ఞతలు

బంజారాహిల్స్, మార్చి 12:: ఉపముఖ్యమంత్రిగా తాను రాష్ట్రాన్ని శాసిస్తున్నానని, ఆర్థిక, విద్యుత్తు, ప్రణాళిక వంటి మూడు శాఖలను నిర్వహిస్తున్నానని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఈ రాష్ట్రంలో అనేక రకాలైన ప్రణాళికల రూపకల్పనలో, విధానపరమైన నిర్ణయాలలో ప్రముఖ పాత్ర పోషిస్తూ ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని శాసిస్తున్నానని తెలిపారు. తాను ఎవ్వరికీ తలవంచే వాడిని కాదని, ఎవ్వరో పక్కన కూర్చొబెడితే కూర్చొనేవాణ్ణి కాదని స్పష్టం చేశారు. ఆత్మగౌరవం చంపుకునే వాడిని › 5వ పేజీలో

# తెలంగాణకు కేన్స్ గుడ్‌బై!

**రూ. 2500 కోట్ల పెట్టుబడి గుజరాత్‌కు**

- నిరుడు ప్లాంట్ ఏర్పాటుకు సిద్ధమైన సంస్థ
- తాజాగా తెలంగాణను వీడాలని నిర్ణయం
- 3నెలల కిందట చెన్నైకి కార్నింగ్ గొరిల్లా గ్లాస్
- ఇప్పుడు అదే బాటలో కేన్స్ సెమీకాన్
- ఆ విషయం నాకు తెలియదు: జయేశ్‌రంజన్
- పరిశ్రమ తరలివెళ్లడంపై కేటీఆర్ ఆందోళన
- ఇక్కడే ఉండేలా చూడాలని సర్కారుకు విజ్ఞప్తి

KAYNES TECHNOLOGY

హైదరాబాద్, మార్చి 12(నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు ఏర్పడి మూడు నెలలైనా కాకముందే పెట్టుబడిదారుల్లో విశ్వాసం సన్నగిల్లుతున్నది. బీఆర్ఎస్ హయాంలో రాష్ట్రానికి క్యూకట్టిన పెట్టుబడులు ఇప్పుడు తిరోగమనబాటలో పయనిస్తున్నాయి. కార్నింగ్ గొరిల్లా గ్లాస్ తయారీ కంపెనీ నిరుడు చెన్నైకి తరలిపోగా, తాజాగా సెమీ కండక్టర్ల తయారీ దిగ్గజం కేన్స్ సెమీకాన్ కంపెనీ గుజరాత్ తరలిపోతున్నట్టు వస్తున్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. రూ.2,800 కోట్లతో కొంగరకలాన్‌లో సెమీకండక్టర్ల తయారీ యూనిట్ కోసం కేన్స్ సెమీకాన్ సంస్థ నిరుడు అక్టోబర్‌లో శంకుస్థాపన చేసింది. రెండు నెలలపాటు జోరుగా కొనసాగిన నిర్మాణ పనులను ఆ తర్వాత నిలిపివేసింది. ఆ తర్వాత ఏమైందో కానీ రాష్ట్రంలో యూనిట్ › 7వ పేజీలో

## మహిళల భద్రత కోసం 'టీ-సేఫ్'

- ప్రత్యేక యాప్‌ను ప్రారంభించిన సీఎం
- 100 లేదా 112 నంబర్‌కు కాల్ చేస్తే నిమిషాల్లో పోలీస్ వాహనాలు ప్రత్యక్షం
- ఆపద వేళ అత్యవసర సేవలు › 5

## కొత్తగా తెలంగాణ టెక్నాలజికల్ వర్సిటీ!

- సాంకేతిక విద్యామండలి స్థానంలో ఏర్పాటు
- పాలిటెక్నిక్ కాలేజీలన్నీ ఈ వర్సిటీ పరిధిలోకే.. › 8